keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
శుక్రవారం 27, జనవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## భారత రాజ్యాంగానికి

# బిజెపి తూట్లు..

- దేశ సంపదను అంబానీ, ఆధానీలకు దోచిపెడుతున్న మోడీ
- కాయ కష్టం చేయకుండ అంబానీ, ఆధానీలు లక్షల కోట్లు ఎట్లా సంపాదించిండ్రు?
- మోడీ పాలనలో పెరిగిపోతున్న ఆర్థిక అసమానతలు
- హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో బిజెపి సర్కార్ పై భట్టి ఫైర్
- ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తా..
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

(వనం నాగయ్య-కెరటం న్యూస్) :

**దేశ ప్రజల అందరికి** సమానమైన హక్కు ఆత్మగౌరవాన్ని కల్పించిన భారత రాజ్యంగానికి కేంద్రంలోని బిజెపి పాలకులు తూట్లు పొడుస్తున్నారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ద్వారా భారత రాజ్యాంగాన్ని రూపొందించకుంటే ఇప్పుడు దేశంలో సామాన్యులు బ్రతికే పరిస్థితి ఉండేది కాదన్నారు. గురువారం ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గం, ఎర్రుపాలేం మండలంలోని మామునూర్ గ్రామంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హాత్ సే హాత్ జోడో మిగతా 2లో..





# ఘనంగా గణతంత్ర వేడుకలు

- సమీకృత జిల్లా కార్యాలయంలో జెండావిష్కరించిన కలెక్టర్ వీపీ.గౌతమ్
- జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ప్రగతిపై ఆయన సందేశం
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- వివిధ శాఖలలో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత

(ఖమ్మం-కెరటం న్యూస్) :

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ప్రగతిపై ఆయన సందేశం ఇచ్చారు. పాఠశాలల విద్యార్థులచే చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ శాఖలలో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. గణతంత్ర వేడుకల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మిగతా 2లో..

# పంటలకు మద్దతు ధర వచ్చే వరకు పోరాటం

- రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం: రైతు నేత భాగం
- ఖమ్మంలో రైతుల భారీ ర్యాలీ

4 లో



# అండగా ఉంటా... ఆదుకుంటా..!

- 24గంటల్లోపు బాధితుడు రామకృష్ణకు న్యాయం జరగాలి
- చేయకపోతే నేనే స్టేషనొకొస్తా...!
- అర్బన్ సీఐతో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



(ఖమ్మం-కెరటం న్యూస్) :

ఒకటి కాదు... రెండు కాదు... సంఘటన జరిగి 72గంటలు కావొస్తుంది. కానీ ఇంత వరకు బాధితుడు రామకృష్ణకు అతని కుటుంబానికి న్యాయం జరగలేదు. రాజకీయ ఒత్తిళ్లు ఏమైనా ఉన్నాయా..? ఉంటే చెప్పండి పై అధికారులతో నేను మాట్లాడతా... ఏం చేస్తారో నాకు తెలియదు మరో 24గంటల్లో బాధితుడు రామకృష్ణకు న్యాయం జరగాలి... జరగకపోతే నేనే స్టేషనొకొస్తా... న్యాయం జరగే వరకు అక్కడే ఉంటాన్నంటూ ఖమ్మం అర్బన్ సీఐ రామకృష్ణతో ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫోన్లో మాట్లాడారు. గత మూడు రోజుల క్రితం ఓ యూట్యూబ్ ఛానల్కు ఇచ్చిన అభిప్రాయంలో శీనన్న గెలుస్తాడు అన్నందుకు ఓ నేత వర్గానికి చెందిన కొంత మంది వ్యక్తులు వైఎస్సార్ కాలనీకి చెందిన రామకృష్ణపై దాడి చేశారు. దాడి చేయడమే కాకుండా అతని ఆటోను ధ్వంసం చేశారు. ఈ సంఘటనపై స్పందించిన పొంగులేటి శీనన్న గురువారం రాత్రి వారి ఇంటికి వెళ్లారు. అండగా ఉంటానని.. అన్ని విధాల ఆదుకుంటానని రామకృష్ణకు అతని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం అర్బన్ సీఐతో ఫోన్లో మాట్లాడారు. త్వరగా న్యాయం చేయాల ని లేనిచో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# భారత రాజ్యాంగానికి బిజెపి తూట్లు..

(మొదటిపేజీ తరువాయి..)

అభియాన్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి రాహుల్ గాంధి చేపట్టిన భారత్ జోడో యాత్ర ఉద్దేశ్యాన్ని, విభజన రాజకీయాలతో దేశంలో రాజాకీయ లబ్ధి పొందాలని మతం పేరిట బిజెపి చేస్తున్న దుశ్చర్యలను వివరించారు. ఆనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. "దేశంలో పుట్టిన ప్రతి బిడ్డ ఈ దేశ పౌరుడే. దేశ ప్రజలందరికి సమానమైన అవకాశాలు కల్పించాలని, ప్రజలు అందరు సమానంగా ఎదుగాలని, దేశ ప్రజలు మొత్తం ఒక జాతిగా ఎదిగి ప్రపంచ దేశాలతో భారతదేశం పోటీ పడాలన్న మంచి ఉద్దేశ్యంతో ఈ దేశానికి కాంగ్రెస్ రాజ్యాంగాన్ని" అందించిందని" అన్నారు. కానీ ఆనేక మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి, లౌకిక వాదాన్ని పక్కన పెట్టి, మతం పేరిట ప్రజలను విడగొట్టి, ప్రజల మధ్యన విద్వేషాలను రెచ్చగొట్టి, ప్రజల మధ్యన వైషమ్యాలను పెంచుతూ, రాజకీయ లబ్ధి పొందడానికి రక్తపాతానికి బిజెపి పాలకులు దారి తీస్తున్నారని ఆందోలన వ్యకం చేశారు. బిజెపి విచ్ఛిన్నకర రాజకీయాలతో దేశం అత్యంత ప్రమాదకర పరిస్థితిలోకి వెళ్తున్న నేపత్యంలో ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేతగా రాహుల్ గాంధి దేశంలో



రాజ్యాంగాన్ని రక్షించడం కొరకు, లౌకికవాదాన్ని నిలబెట్టడానికి తన ప్రాణాలకు ముప్పు ఉందని తెలిసినప్పటికీ లెక్కచేయకుండ దేశ ప్రజల బాగు కొరకు సాహెూసోపేతమైన నిర్ణయం తీసుకొని కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర దిగ్విజయంగా నిర్వహిస్తున్నాడని వివరించారు. రాహుల్ యాత్రకు దేశంలోని అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరథం పట్టారని, ప్రతి అడుగులో ప్రజలు భాగస్వామ్యం అయ్యారని వెల్లడించారు. రాహుల్ చేపట్టిన భారత్ జూడో యాత్రకు కొనసాగింపుగానే రెండు నెలలపాటు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించి బిజెపి పరిపాలనకు చరమగీతం పాడనున్నారని తెలిపారు.

**దేశ సంపదను కార్పోరేట్లకు దోచిపెడుతున్న మోడీ..**

మతం పేరిట విభజన రాజకీయాలు చేస్తూ దేశ సంపదను ప్రధాని తన స్నేహితులైన అంభానీ, ఆధానీలకు దారదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఈదేశ సంపదను గుజరాతీ కార్పోరేట్లకు దోచి పెట్టే పనిలోనే ఉన్నారని విమర్శించారు. కాయ కష్టం చేయకుండ అంబానీ, ఆధానీలు లక్షల కోట్లు ఎట్లా సంపాదించారని ప్రశ్నించారు. 8సంవత్సరాల క్రితం సామాన్య వ్యాపార వేత్తగా ఉన్న ఆధానీ ప్రపంచంలో రెండవ కుభేరుడుగా ఎదగడం వెనుక దేశ సంపదను ప్రధానీ మోడీ అతనికి దోచి పెట్టడం వల్లనే సాధ్యమైందన్నారు. కేంద్రంలోని బిజెపి పాలకులు కార్పోరేట్లకు దేశ సంపదను దోచి పెట్టడం వల్ల ప్రజల మధ్యన ఆర్ధిక ఆసమానతలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నవాడు ( సంపన్నులు) లేని వాడు( పేదలు)గా దేశం రెండుగా విభజించపడుతున్న దన్నారు. ఇది దేశానికి మంచిది కాదన్నారు.

**ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపిస్తా..**

పీపుల్స్ మార్చ్, హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తు గురించి వచ్చే నెల 3వ తేది నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. విద్య, వైద్యం, ఇండ్లు, ఇంటి స్థలాలు, సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యోగాలు, ఉపాధి, మౌలిక వసతి తదితర సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును పరిష్కారించాలని ప్రజల గొంతుకగా అసెంబ్లీలో తన గళాన్ని వినిపిస్తానని వెల్లడించారు. ప్రభుత్వం ప్రతి ఏటా ప్రవేశపెట్టేటువంటి లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రజా సమస్యలు తీర్చేవిగా ఉండాలని అసెంబ్లీలో ప్రస్తావిస్తానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అసెంబ్లీ వేదికగా ప్రభుతంపై ఒత్తిడి పెంచుతానని ప్రకటించారు.

**మిర్చి రైతులతో ముచ్చటించిన భట్టి..**

హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా మామునూరు గ్రామంలో మిర్చి రైతులతో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ముచ్చటించారు. మిర్చి పంట పెట్టుబడి దిగుబడి వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ధర పెట్టిన పెట్టుబడికి సరిపోతుందా అని అడిగారు. విత్తనాలు వేసినప్పటి నుంచి పంట దిగుబడి వరకు ఎదుర్కొన్న ఇబ్బందులను, విత్తన ఎరువుల సమస్యల గురించి రైతులను అడిగి ఆరా తీశారు. మిర్చి రైతుల సమస్యలు, గిట్టుబాటు ధర గురించి కూడా అసెంబ్లీలో మాట్లాడతారని రైతులకు హామీ ఇచ్చారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

(మొదటిపేజీ తరువాయి..)

డా. టి. శ్రీనివాసరావు, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, డి.సి.సి.బి.చైర్మన్ కూరాకుల నాగభూషణం, గ్రంధాల య సంస్థ చైర్మన్ ఉమామామహేశ్వరరావు,

అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ కలెక్టర్ రాధికా గుప్తా, అదనపు డి.సి.పి. డా. షబరిష్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర, రాజ్యాంగ ఫలాలు అందరికి దక్కాలి

**- కేంద్ర రాష్ట ప్రభుత్వాలు సామాజిక న్యాయం కోసం కృషి చేయాలి**

**- అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు**

(ఖమ్మం టౌన్-కెరటం న్యూస్) :

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఖమ్మం బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘ జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా లింగాల రవికుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర రాజ్యంగ ఫలాలు ప్రతి ఒక్కరికి దక్కేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని అన్నారు భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య పరిరక్షణే మన అందరి లక్ష్యం కావాలని లింగాల అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరుకున్న నవభారత సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లింగాల రవికుమార్ పిలుపునిచ్చారు గణతంత్ర దినోత్సవ వేడుకలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని తప్పనిసరిగా పెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.జ్యోతి ఎం కల్పన ఎల్ స్వరూప రాణి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు దారా ఏసురత్నం జిల్లా నాయకులు తప్పెట భాస్కర్ ఎర్ర గంగాధర్ పప్పుల నాగేశ్వరరావు



అమర్లపూడి సురేష్ కుమ్మరి రామారావు పాగా యోనా పాల్గొన్నారు

# ఖమ్మం నెహ్రూ యువ కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



(ఖమ్మం-కెరటం న్యూస్):

ఖమ్మం నెహ్రూ యువ కేంద్రం కార్యాలయం లో జిల్లా ఎన్.వై.కే జిల్లా యూత్ ఆఫీసర్ చింతల అన్వేష్ సూచనలమేరకు అకౌంటెంట్ అండ్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ కే. భానుచందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ విశిష్టతను యువతకు తెలియజేసారు. మరియు యువజన సంఘాల మాజీజిల్లా ప్రెసిడెంట్ మాజీ, మరియు రాష్ట్ర నాయకులు జక్కుల వెంకటరమణ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్.వై.సి నూకల మోహన్, షారుక్ ఇమ్రాన్, ఆఫీస్ సిబ్బంది లక్ష్మి, మరియు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఖమ్మం కార్యాలయంలో

# ఎగిరిన మువ్వన్నెల జెండా

**వనం నాగయ్య, కెరటం న్యూస్**






గణతంత్ర వేడుకల నుద్దేశించి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇంఛార్జి తుంపాల కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆగస్టు 15, 1947న స్వేచ్ఛావాయువులు పీల్చుతూ భారతదేశం స్వాతంత్ర్యం పొందింది. అందుకే, ప్రతి ఏటా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఆ తేదీన దేశవ్యాప్తంగా జెండా ఎగురవేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. అలాగే 1950 జనవరి 26న దేశంలో రాజ్యాంగం అమలులోకి రాగా.. ప్రతి ఏటా ఈ తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాం. ఈ రోజున దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటాం. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత మన దేశం అత్యున్నత శిఖరాన్ని చేరుకుంటుంది ముఖ్యంగా దేశ యువత రాజకీయాల్లోకి రావాలి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తి తో మరియు స్వతంత్ర సమరయోధుల ఆశయ సాధనలో యువత చైతన్య వంతులు కావాలి దేశానికి దిశా నిర్దేశం చెయ్యాలి అదేవిధంగా మన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారు రాజ్యాంగాన్ని గౌరువపరుస్తు పేద బడుగు బహీనవర్గాలకు ఎన్నో గొప్ప గొప్ప అభివృద్ధి సంశ్కేమా పదకాలతో దేవ గౌరవాన్ని పెంచేలా కృషిచేశారు అందరూ భారత రాజ్యాంగం అమలులోనికి వచ్చిన 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకోని ప్రతి ఒక్కరు రాజ్యాంగస్పూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని కృష్ణమోహన్ సభను ఉద్దశించి మాట్లాడారు. ఈ సందర్బంగా నియోజకవర్గ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు తుమ్మ అప్పిరెడ్డి, అలస్యం సుధాకర్, మర్రి శ్రీనివాస్, అధూరి రాజవర్దన్ రెడ్డి,రావుల గంగరాజు , ఉదయ్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, ఫాయాజ్ పాషా, వెంకట లాలయ్య, అరుణ, శేషమ్మ, శివరాం, వంశీ, గణపరపు సురేష్, వీరారెడ్డి, అశోక్, వరుణ్, మెట్టెల లింగయ్య, జార్జ్,సుధాకర్, మహేష్, తబ్రిజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు



## తాతా నిఖిల్ చౌదరికి నివాళులు

### ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కుటుంబాన్ని పరామర్శించిన పులిపాటి ప్రసాద్

**తిరుమలాయపాలెం,కెరటం న్యూస్**



బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అద్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడైన తాతా నిఖిల్ మృతి చెందగా సమాచారం తెలుసుకున్న పౌర సమితి అధ్యక్షుడు పులిపాటి ప్రసాద్ గారు నేడు పిండిప్రోలు గ్రామంలోని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారి నివాసంలో కీర్తిశేషులు తాతా నిఖిల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, అనంతరం ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాధాకృష్ణ , బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు జగన్మోహన్ రావు, శ్రీనివాస్ గార్లు తాతా నిఖిల్ చౌదరి చిత్రపటానికి నివాళులు అర్పించారు



## ఖమ్మం మార్కెట్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఖమ్మం కార్యాలయం నందు 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ డౌలే లక్ష్మీ ప్రసన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో ఉన్నత శ్రేణి కార్యదర్శి అర్ మల్లేశం, వైస్ ఛైర్మన్ శ్రీ కొంటెముక్కల వెంకటేశ్వర్లు, పాలకవర్గ సభ్యులు షేక్ అఫ్జల్, నారపోగు నాగయ్య, అజ్మీర వెంకన్న, జంగాల శ్రీనివాసరావు, గ్రేడ్2 కార్యదర్శి బి. బజారు, సహాయ కార్యదర్శులు, అన్ని స్థాయిల సిబ్బంది, దడవాయిలు, కార్మికులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**వనం నాగయ్య, కెరటం న్యూస్**

గణతంత్ర దినోత్సవ సందర్భంగా నేడు ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడమైనది. ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో భాగంగా ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ: భారతదేశం సర్వసత్తాక, సౌమ్యవాద, లౌకిక , ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజు జనవరి 26,1950. ఈ రోజున భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగింది తెలిపారు. మన దేశంలో ప్రతి పౌరుడూ తన హక్కులను ఉపయోగించుకుంటూ, బాధ్యతలను విస్మరించకుండా దేశసేవకు మరియు దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కిషోర్, మలిదశ ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు, శేషు, పగడాల నరేందర్ గారు, ఆఫ్సర్, ఆసిఫ్ , మధిర నియోజకవర్గ నాయకులు మీగడ శ్రీనివాస్, బంక మల్లయ్య, జాకీర్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**ఖమ్మం: కెరటం న్యూస్**





ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం నగరంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రాపర్తినగర్, వైరారోడ్, కొలిపాక ఫంక్షన్ హాల్ , బల్లేపల్లి, ఖానాపురం తదితర ప్రాంతాల్లో జరిగిన వివాహాది శుభకార్యక్రమాలకు హాజరైయ్యారు. వధూవరులను దీవించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, దుంపల రవికుమార్, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్ భాయ్, భీమనాథుల అశోక్ రెడ్డి, చింతమళ్ల గురుమూర్తి, పీఎస్ఆర్ యూత్ నాయకులు కానుగుల రాధాకృష్ణ, తాళ్లూరి రాము, కొంగర జ్యోతిర్మయి, బోడా శ్రావణ్ కుమార్, ఉమ్మినేని కృష్ణ, రామకృష్ణ, రజనీకాంత్, యువనేత గోపి, ఎయిర్టెల్ నరసింహారావు, ఆది, అర్వపల్లి శివ, శివ, ముఖేష్, మొగిలిచర్ల సైదులు, చల్లా రామకృష్ణారెడ్డి, కంపాటి రమేష్, కొడాలి గోవిందరావు, కన్నెగంటి రావు తదితరులు ఉన్నారు.

# పంటలకు మద్దతు ధర వచ్చే వరకు పోరాటం

**రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం**

**రైతు నేత భాగం**

**ఖమ్మంలో రైతుల భారీ ర్యాలీ**

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలం బిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన చట్టాలను రూపొందించేందుకు చేస్తున్న బిజెపి కుట్రను భారతదేశ రైతాంగం ప్రతిఘటిస్తారని పంటలకు మద్దతు వరకు వచ్చే వరకు రైతుల పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు భాగం హేమంతరావు తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రాష్ట్ర నాయకులు పోటు ప్రసాద్ లు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు గురువారం పెవిలిన్ గ్రౌండ్ వద్ద తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ తెలంగాణ రై సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ రైతు కూలి సంఘం అధ్యక్షులు ప్రకాష్ మరీదు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రైతుల ర్యాలీ సభలో వారు పాల్గొని ప్రసంగించారు మోడీ పాలనలో వ్యవసాయ చట్టాలను రద్దుచేసి వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయాలని ఆలోచనతోనే నిరంతరం కొట్రపూరితమైనటువంటి ఆలోచనతో మోడీ వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు రైతు వ్యతిరేక విధానాలు అవలంబించిన ప్రభుత్వాలు కనుమరుగయ్యి అని వారు పేర్కొన్నారు చీడ పేడ అనేక రకాల వైరస్ వచ్చి పంటలు పూర్తిగా దెబ్బతిని పెట్టుబడి పెట్టి అప్పులు పాలైన రైతులను ఆదుకోవడంలో ఎలాంటి పంటల బీమా పథకం లేక నష్టపరిహారం రాక రైతులు అప్పులు పాలయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు వ్యవసాయ రుణాలు పూర్తిగా మాఫీ చేసి రైతులకు రుణ సదుపాయం కల్పించి పంటల భీమా పథకాన్ని ఏర్పాటు చేసి పెరిగిన ఎరువులు పురుగు మందులు పెట్టుబడులకు అనుగుణంగా పంటలు గిట్టుబాటు ధర కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం ఖమ్మం నుండి కలెక్టరేట్ వరకు టాక్టర్స్ మోటార్ సైకిల్ కార్లు ఆటోలు తో వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో



భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు అనంతరం కలెక్టరేట్ ముందు కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు రాష్ట్ర నాయకులు బానోతు రామకోటి మేడికంటి వెంకటరెడ్డి భాగం ప్రసాద్ ఎస్ కే జా మియా సాంబశివరెడ్డి సైదా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు గోగినపల్లి వెంకటేశ్వర్లు రాజేంద్రప్రసాద్ పుచ్చకాయల సుధాకర్ ఆ దప రామకోటయ్య స్వర్ణ రమేష్ తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు కూచిపూడి రవి శివరామకృష్ణ పో టు కళావతి తాటి నిర్మల తాటి వెంకటేశ్వర్లు ఏసు గాదె లక్ష్మీనారాయణ ఇటుకల రామకృష్ణ కాసిం వేములకొండ రమేష్ తాండు సోమయ్య గుణగండ్ల లక్ష్మీనారాయణ సుదర్శన్ ఏలూరు భాస్కరరావు శ్రీనివాసరావు తు ప్ప తి రామారావు కొమ్మినేని నరసారావు బానోత్ భరత్ వెంగళ ఆనందరావు చింతల ఆది రెడ్డి టి వెంకటేశ్వర్లు డి వెంకటేశ్వర్లు ఎస్ కే మీరా తదితరులు పాల్గొన్నారు గుణగండ్ల లక్ష్మీనారాయణ సుదర్శన్ తు ప్ప తి రామారావు కొమ్మినేని నరసారావు బానోత్ భరత్ వెంగళ ఆనందరావు చింతల ఆది రెడ్డి టి వెంకటేశ్వర్లు డి వెంకటేశ్వర్లు మరిది నాగేశ్వరరావు ఎస్ కే మీరా తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ విఠల్‌ని పరామర్శించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ విఠల్ తండ్రి వనిగండ్ల నరసింహారావు గత సోమవారం మృతి చెందడంతో గురువారం సాయి ప్రబాత్ నగర్లోని తెలంగాణ విద్యార్థి జేఏసీ ఛైర్మన్ పోనుగోటి సంపత్ స్వగృహంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వనిగండ్ల నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలి మలి దశ తెలంగాణ ఉద్యమంలో అలుపు ఎరగని పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రా ఆకాంక్ష సాధన కోసం కృషి చేశారన్నారు, నరసింహారావు కలలుగన్న ఆత్మగౌరవ తెలంగాణ కోసం జిల్లా ప్రజలు సంసిద్ధులు అయితేనే ఆయనకు నిజమైన నివాళులు అర్పించినట్లు అని అయిన అన్నారు. అనంతరం కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తాళ్లూరి జీవన్, తుళ్లూరి బ్రహ్మయ్య, మద్దినేని బేబి స్వర్ణకుమారి, జర్నలిస్ట్ నాయకులు కూరాకుల గోపి, నాగేందర్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య, జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్, విద్యార్థి జేఏసీ ఛైర్మన్ పోనుగోటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చింతకాని, కెరటం న్యూస్**

చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ బోడెపుడి కిరణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాల ఆవరణలో కూరగాయలతో సహజ సిద్ధంగా ఏర్పాటుచేసిన భారతదేశ చిత్రపటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది . క్యారెట్, పచ్చిమిర్చి , బియ్యంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు భారత దేశ చిత్రపటాన్ని రూపొందించారు. అనంతరం గ్రామంలో భారత జాతీయ పతాకాలను ప్రదర్శిస్తూ విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చావా అరుణ్ కుమార్ , ఉపాధ్యాయులు రేణుక , వినీల, గోపి, కిరణ్, సురేష్ , పార్వతి , నాగ దుర్గ, సుజిత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మంత్రి జోక్యం చేసుకోవాలి

**36 నెలల హాస్టల్ డైలీవేజ్ కార్మికుల జీతాలు వెంటనే ఇవ్వాలి**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

గత మూడేళ్లుగా రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించకపోతే ఏ క్షణాన అయినా నిరవధిక సమ్మె చేస్తామని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి మధు హెచ్చరించారు.గత 36 నెలలు గా తమకు రావాల్సిన జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీవేజ్ %ఽ% ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ( సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం ఎన్ ఎస్ టీ రోడ్ లేడీస్ హాస్టల్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తమకు జీతాలు రాక కడుపు కాలుతుంది అని అన్నం తినే పళ్ళాలు పట్టుకొని నిరసన తెలిపారు ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఎమ్మెల్యే లకు నెల నెలా ఫస్ట్ తారీఖున జీతాలు తీసుకుంటున్నారు అని ఆరోపించారు. మంత్రి వున్న ఖమ్మం జిల్లాలోనే ఎక్కువ నెలలు జీతాలు పెండింగ్ లో వున్నాయని మధు ఆరోపించారు. తక్షణమే మంత్రి జోక్యం చేసుకుని సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్




చేశారు . ఒక నెల జీతం రాకపోతేనే తీవ్ర ఆర్థిక ఇబ్బందులూ పడే పరిస్థితిలో గత మూడేళ్లుగా జీతాలు ఇవ్వకపోతే వారు ఎంతో దుర్భరమైన జీవితం అనుభవిస్తున్నారు అని అధికారులు ఈ విషయాన్ని గమనించాలని వారు డిమాండ్ చేశారు. జీతాలకు సంభందించిన చెక్ ఫైనాన్స్ అనుమతి కోసం వుంది అని గత కొంతకాలంగా అధికారులు చెబుతూ కార్మికులను మోసం చేస్తున్నారు అని ఆరోపించారు. వెంటనే పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయకపోతే సమ్మె చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వై విక్రమ్, కాంపాటి వెంకన్న, ప్రవీణ్, సంతోష్, లక్ష్మి దేవి, వీరమ్మ, మోహన్ తదితరులు పాల్గొన్నారు

**పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురు



వక్తలు గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. ఈ వేడుకలో మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తోపాటు ఖమ్మం నగర నాయకులు, నాయకురాళ్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నెలలోపే కరెంట్ బిల్లులు ఇవ్వాలి

**ఏసీడీల పేరుతో అదనపు భారం ప్రజలపై మోపొద్దు**

**సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

నెలలోపే ఇండ్లకు కరెంటు బిల్లులు ఇవ్వాలని ఏసీడీల పేరుతో ప్రజలపై అదనపు భారం మోపొద్దు అని సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం 3 టౌన్ సెంటర్ కోర్ కమిటీ సమావేశం షేక్ హిమాం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ కరెంటు బిల్లులు ప్రతినెల ఇండ్లకు ఇచ్చే బిల్లులు నెలలోపే ఇవ్వాలని నెల దాటిన తర్వాత ఇస్తే అదనపు యూనిట్లు పెరిగి ప్రజలపై భారాలు పడుతున్నాయి ఎక్కువ బిల్లులు వస్తున్నాయి దీనివలన ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. అంతేకాకుండా ఏసీడీల పేరుతోటి బిల్లు లో ఎక్కువ బిల్లు వసూలు చేస్తూ ఉన్నారు. నెలవారి బిల్లులలో అదనపు సర్ చార్జీల పేరుతో బిల్లుల్లో వసూలు చేయడం సరైనది కాదు ప్రభుత్వ నష్టాల్లో ఉన్నదని పేరుతో విద్యుత్ చార్జీలు పెంచడం సరైనది కాదు. విద్యుత్ సంస్థలకు ప్రభుత్వ సంస్థలే 20వేల కోట్లు అప్పులు ఉన్నాయి ఆ అప్పులు ప్రజలపై వేసి వసూలు చేయడం అనేది సరైనది కాదు కరెంటు బిల్లులో ఏసీడీల పేరుతోటి ఒక్కొక్క బిల్లులో 3000 రూపాయలు, 4000 రూపాయలు అదనంగా వస్తున్నాయి అసలే నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి ప్రజల నానా ఇబ్బందులు పడుతుంటే మరల కరెంటు బిల్లులలో ఎక్కువ వసూలు చేయడం కరెక్ట్ కాదు వెంటనే అదనపు చార్జీలు తగ్గించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం 3 టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు ప్రతిపాక నాగ సులోచన, శీలం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో అట్టహాసంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీయూడబ్ల్యూజే(టిజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**





**ఖమ్మం, జనవరి 26, కెరటం న్యూస్**

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టియుడబ్ల్యూజె (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. గణతంత్ర వేడుకలు దేశవ్యాప్తంగా ప్రజలు వాడ వాడలా ఘనంగా జరుపుకుంటున్నారని, అందులో భాగంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఈ వేడుకలు ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. గత 12 సంవత్సరాలుగా ఖమ్మం ప్రెస్ క్లబ్ కొందరి పెత్తనంగా ఉందని, 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలతో దానికి విముక్తి కలగడం, జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా మార్గం సుగమం అయిందన్నారు. నియంత పోకడలు ఎంతోకాలం ఉండవని, ఐక్యతతో జర్నలిస్టుల ఆకాంక్ష మేరకు మంచే గెలుస్తుందని పేర్కొన్నారు.భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆయన చూపిన మార్గాలు భవిష్యత్ తరాలకు దిక్సూచిగా వెలుగొందుతాయని, ఆయన చూపిన మార్గమే నేడు ఖమ్మం ప్రెస్ క్లబ్ పై త్రివర్ణ పతాకం రెపరెపలాడిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ.. అనేక ఏండ్లుగా ఖమ్మం ప్రెస్ క్లబ్ నిరాదరణకు గురైందని, సమస్యల నిలయంగా మిగిలిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) అడుగుపెట్టి జర్నలిస్టుల ఆకాంక్షకు అనుగుణంగా, జర్నలిస్టుల పక్షాన నిలబడి గొంతు ఎత్తి సమస్యలు పరిష్కరించుకునే దిశగా అభివృద్ధికి బాటలు వేస్తూ ముందుకు వెళుతుందని అన్నారు. ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీలను అమలుపరచుకుంటూ ప్రెస్ క్లబ్ ను మరింత అభివృద్ధి చేసుకునే విధంగా పయనిస్తామని పేర్కొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షకార్యదర్శులు వి రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బాలబత్తుల రాఘవ, అమరవరపు కోటేశ్వరావు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షకార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, డిప్యూటీ జిల్లా కార్యదర్శి మందటి వెంకటరమణ, ఎస్.కె జానీపాషా, విజేత, కంచర్ల శ్రీనివాస్, యాకేష్, వీడియో జర్నలిస్ట్ అధ్యక్షులు నాగరాజు, ప్రెస్ క్లబ్ కోశాధికారి కొరకొప్పుల రాంబాబు, సహాయ కారదర్శి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, ఈశ్వరి, సాయి, వేణు, శ్రీనివాస్, నరేందర్, జీవన్ రెడ్డి, రోశిరెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కెరటం మీడియా ప్రతినిధులు తుపాకుల వెంకన్న, మొగపోతుల సతీష్, శివాజీ, తిరుపతిరావు, ఆర్ కె, పానకాలరావు, గణేష్, మందుల వెంకటేశ్వర్లు, కిరణ్, జి కుమార్, బండి కుమార్, నరేష్, పురుషోత్తం, రవి, యాదగిరి, మోహన్, వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, కృష్ణారావు, పులి శ్రీనివాస్, ఉత్కంఠం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని ఓల్డ్ కలెక్టరేట్ బిల్డింగ్ ఆవరణ లో ఉన్న టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్, జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ సాగర్ ఆధ్వర్యంలో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్ మహాత్ముల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయజెండా ను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.గణతంత్ర దినోత్సవం ను ఉద్దేశించి మాట్లాడారు.అనంతరం సహచర ఉద్యోగులతో కలిసి సమీకృత కార్యాలయాల సముదాయఓ న్యూ కలెక్టరేట్ ప్రాణగణం లో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆవిష్కరించిన జెండా వందన కార్యక్రమంలో లో పాల్గొన్నారు.

జెండా వందనం కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను, అసోసియేట్ ప్రెసిడెంట్ సుంచు వీర నారాయణ, ట్రెజరర్ భాగం పవన్, వైస్1 ప్రెసిడెంట్ మజీద్, దాసరి రవి, కిరణ్ ఆర్గనైసింగ్ సెక్రెటరీ భాస్కర్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, మహిళా విభాగం ట్రెజర్ ఏ .జ్యోతి,వైరా యూనిట్ ప్రెసిడెంట్ స్వప్న, ఫోరమ్ అధ్యక్షులు , శ్రీలక్మి, మల్లీశ్వేరి, అఖిలా, దాసరి గీత, వెంకటేశ్వరరావు, స్పోర్ట్స్ సెక్రెటరీ బుద్దా రామకృష్ణ, టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా, కార్యదర్శి కట్ట నవీన్,వైస్ ప్రెసిడెంట్ వై.శ్రీనివాసరావు, టౌన్‌స్పోర్ట్స్ సెక్రెటరీ ఆర్.ఎన్.ప్రసాద్, డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండీ.హకీమ్, టీ మేస జిల్లా అధ్యక్షులు రజబ్ అలీ ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోడి లింగయ్య తదితరులు ఉన్నారు.

**యూనిట్ లు ఆధ్వర్యంలో...**

ఖమ్మం రూరల్ యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.వెంకటరెడ్డి, నిర్మల రఘునాధపాలెం యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు బి.షిరిన్మయి, సూర్యం వైరా యూనిట్ ఎం.ఎన్.స్వప్న, రాజేష్, మధిర యూనిట్ జె.సుదర్శన్, వై.మల్లారెడ్డి, కల్లూరు యూనిట్ ఎండీ. వజీరుద్దీన్, పి.సవర్జన్ పాల్, సత్తుపల్లి యూనిట్ విజయ ప్రకాష్, కృష్ణ నేలకొండపల్లి యూనిట్ లవణ్, రవీందర్, తదితరులు ఉన్నారు.

**మహిళా విభాగం ఆధ్వర్యంలో...**

మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాస్ జ్యోతి, జిల్లా కార్యదర్శి ఇ. స్వప్న, అసోసియేట్ ప్రెసిడెంట్ జి.స్వర్ణలత, ట్రెజరర్ ఎ. జ్యోతి, జాయింట్ సెక్రెటరీలు టి.మల్లీశ్వరి, కె.అశ్విని రెడ్డి, ఈసీ మెంబర్ యం.జ్యోతి తదితరులు ఉన్నారు.

**ఫోరమ్స్ ఆధ్వర్యంలో...**

మెడికల్ అండ్ హెల్త్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.రమేష్ బాబు, ఐ. వెంకటేశ్వర్లు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎండీ. వలి,ట్రెజరర్ జి.పురుషోత్తంరెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు జి.ఎస్.ప్రసాదరావు, బి.నగేష్, మున్సిపల్ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు పి.లోకేష్, విజయ్ కె.శ్రీనివాస్, జి.శ్రీనివాస్, ల్యాండ్ రికార్డ్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.లక్ష్మణ్, మురళి మోహన్, ఉమెన్ డేవేలప్మెంట్, చైల్డ్ వెల్ఫేయిర్ అధ్యక్ష, కార్య దర్శులు కె.రవి, బి శివ రామకృష్ణ, ట్రెజరర్ టి.ప్రభావతి, మార్కెట్ కమిటీ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు తాడేపల్లి కిరణ్ కుమార్, ఇ. నరేష్ కుమార్, ట్రెజరర్ ఎండీ. హిమయత్ హుస్సేన్, కోపరేటివ్ ఫోరమ్ అధ్యక్షురాలు కె.శ్రీదేవి, వేటర్నిటీ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎస్.జీవన్ బాబు, డి.వి.సత్యనారాయణ, హాస్టల్ వెల్ఫేయిర్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.రుక్మరావు, ఎన్.నాగేశ్వరరావు, అగ్రికల్చరల్ ఫోరమ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ. చంద్రశేఖర్, ఏ.బంగారయ్య, ఆడిట్ ఫోరమ్ నుంచి జనరల్ సెక్రెటరీ పబ్బరాజు జ్వాల నరసింహారావు, ఏఎన్ఎమ్స్, పిహెచ్ ఎన్ఎస్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు డి.గీత, యం.విజయ, వైద్య విధాన పరిషత్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు పిరంగి శ్రీనివాసరావు, ఎస్. డి.హాబీబ్, ఇరిగేషన్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు యం.వెంకట్, సిహెచ్.నాగేశ్వరరావు, ఎంప్లాయిామెంట్, ట్రైనింగ్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు టి.వెంకటేశ్వర్లు, కె.స్వరూప, గ్రంథాలయ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.వి.ఎస్.ఎల్.ఎన్.రాజు, ఎండీ. ఇమామ్, కాలేజ్ ఎడ్యుకేషన్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు గులాం అఫ్జల్, ఎ. నరేష్, ఫారెస్ట్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.చంద్రశేఖర్ రావు, కె.అనిల్ కుమార్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు జి.విజయ్, కె.రాము, ఇరిగేషన్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ. మహమ్మద్ ఆలీ, జి.నరేష్, పోలీస్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.జానకిరామ్, జె.భాస్కర్ రెడ్డి, ట్రెజరర్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, వై.శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఖమ్మం బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘ జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా లింగాల రవికుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర రాజ్యంగ ఫలాలు ప్రతి ఒక్కరికి దక్కేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని అన్నారు భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య పరిరక్షణే మన అందరి లక్ష్యం కావాలని లింగాల అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరుకున్న నవభారత సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లింగాల రవికుమార్ పిలుపునిచ్చారు గణతంత్ర దినోత్సవ వేడుకలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని తప్పనిసరిగా పెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.జ్యోతి ఎం కల్పన ఎల్ స్వరూప రాణి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు దారా ఏసురత్నం జిల్లా నాయకులు తప్పెట భాస్కర్ ఎర్ర గంగాధర్ పప్పుల నాగేశ్వరరావు అమర్లపూడి సురేష్ కుమ్మరి రామారావు పాగా యోనా తదితరులు పాల్గొన్నారు

# తాతా నిఖిల్ చౌదరికి నివాళులు

**ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కుటుంబాన్ని పరామర్శించిన స్టేట్ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్**



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడైన తాతా నిఖిల్ మృతి చెందగా సమాచారం తెలుసుకున్న వైరా ఎమె మ్మెల్యే రాములు నాయక్ కుమారుడు స్టేట్ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్ గారు నేడు పిండిప్రోలు గ్రామంలోని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నివాసంలో కీర్తిశేషులు తాతా నిఖిల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, అనంతరం ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ వివిధ ప్రజాప్రతినిధులు మరియు నాయకులు కార్యకర్తలు తాతా నిఖిల్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

# ఖమ్మం రూరల్ లో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి

**కెరటం న్యూస్, ఖమ్మం రూరల్ :**



ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా బారుగూడెం గ్రామంలో జరిగిన శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్యస్వామి వారి దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. పెద్దతండా లో కొర్రా మురళి నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్ట్ విఠల్ బంధువుల కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వంశీకృష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. అంతకుముందు సూర్యాపేట జిల్లాలోని కోదాడ మండలంలో జరిగిన పలు ప్రయివేటు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, అజ్మీరా అశోక్ నాయక్, మద్ది కిశోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సూదగాని ఉపేందర్, మెండె వెంకటేశ్ యాదవ్, గునగంటి రమేష్, వినోద్, గోవిందమ్మ, ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.